క్లుప్తంగా

నేడు హరిపురం, బాలిగాంలో మంత్రి పర్యటన

మందస: మంత్రి సీదిరి అప్పలరాజు హరిపురం, బాలిగాం, అంబుగాం పంచాయతీల్లో గురువారం పర్యటిస్తారు. ఈ విషయాన్ని సర్పంచ్‌లు జగన్నాథపురం పురుషోత్తం, తలగాన చంద్రశేఖర్, తిరునగిరి వెంకాయమ్మ బుధవారం తెలిపారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్, ప్రభుత్వ ఆస్పత్రి అదనపు భవనాలు, నాడు–నేడు పనులు, సామాజిక భవనం, సీసీరోడ్లు, కాలువలను మంత్రి ప్రారంభిస్తారన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

టెక్కలి: ప్రజా రవాణా వ్యవస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు వి.తులసీరామ్ కోరారు. ఈ మేరకు స్థానిక డిపో సూపరింటెండెంట్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈయనతోపాటు ఎం.చిన్నప్పుడు, వి.రాములు, ఎస్.షణ్ముఖరావు ఉన్నారు.

108 వాహన సిబ్బందికి శిక్షణ

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఆవరణలో 108 వాహన ఎమర్జెన్సీ టెక్నీషియన్లకు శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించారు. ఈఎంటీలు యునైటెడ్ కింగ్డమ్ మాడ్యుల అనుగుణంగా శిక్షణ అందించారు. జిల్లా ఏఈఎంఎస్ మేనేజర్ హరిప్రసాద్, ఓఈ జగన్నాథరావుల పర్యవేక్షణలో ఆన్‌జాబ్ ట్రైనర్ నెయ్యిల కృష్ణ తరగతులు నిర్వహించారు.

జానపద కళాకారులకు సన్మానం

మందస: జానపద కళాకారుడు, సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక వ్యవస్థాపకుడు మల్లేన దేవరాజు, గాయకుడు నక్క వాసులను హరిపురంలో బుధవారం సత్కరించారు. గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొర్ల కన్నారావు వీరిద్దరిని దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించి గౌరవించారు. ఉద్దాన ప్రతిష్టను పాటల రూపంలో వెలుగులోకి తీసుకువస్తున్న వీరిద్దరూ అభినందనీయులన్నారు. భవిష్యత్‌లో కళారంగానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొంచాడ సురేష్‌కుమార్, గొలుసు చంద్రశేఖర్, తాళ్ల జానకిరావు, డొక్కరి పున్నయ్య, ఉగ్రిపల్లి మోహనరావు పాల్గొన్నారు.

461 మందికి వైద్య పరీక్షలు

ఇచ్ఛాపురం: పట్టణంలోని పంజావీధి ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ పర్యవేక్షించారు. 461 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వార్డు కౌన్సిలర్ బి.జగన్నాథం పాల్గొన్నారు.

ఆలయ మార్గం పరిశీలన


ఆలయ మార్గాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, రేంజర్ మురళీకృష్ణ

కంచిలి: కుంబరినౌగాం పంచాయతీ పరిధి భువనపురం గిరిజన గ్రామంలో కొండపై వెలసిన వరాహ నరసింహ స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గాన్ని అభివృద్ధి చేయడానికి స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేసిన ప్రతిపాదనపై అటవీ అధికారులు బుధవారం పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కొండపై ఉన్న ఈ ఆలయాన్ని దర్శించుకుంటుండగా, నడకదారిలో సిమెంటు మెట్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడానికి జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి విన్నవించారు. దీంతో ఆమె అటవీ అధికారులకు లేఖ రాయడంతో ఫారెస్ట్ రేంజర్ కె.మురళీకృష్ణ నాయుడు, డీఆర్వో రాము, స్థానిక సిబ్బంది సురేష్, భాను పరిశీలించారు.

కృపారాణి పరామర్శ


పరామర్శలో కృపారాణి తదితరులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 20వ వార్డులో ఉంటున్న బాడ కృష్ణారావు కుటుంబాన్ని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి బుధవారం పరామర్శించారు. కృష్ణారావు భార్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. దీంతో కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

యోగా శిక్షకుల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

పలాస: బ్రాహ్మణతర్లా హోమియో వైద్య శాలలో బుధవారం జరిగిన యోగా శిక్షకుల ఇంటర్వ్యూలకు ముగ్గురు అభ్యర్థులు హాజరయ్యారు. ఇంటర్వ్యూలను డాక్టరు దుర్గాప్రసాద్ పట్నాయక్, వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.అంజలి, బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటరమణ నిర్వహించారు. వివరాలను విజయవాడ ఆయుష్ శాఖ పరిశీలనకు పంపించామన్నారు.


టెక్కలి: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సరోజనమ్మ తదితరులు


ఇచ్ఛాపురం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కమిషనర్ రమేష్, ఎంపీడీవో ఈశ్వరరావు


ఇచ్ఛాపురం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కంచిలి ఎంపీపీ దేవదాస్


ఇచ్ఛాపురం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్ గురుప్రసాద్


కాశీబుగ్గ: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పలాస ఆర్డీవో భరత్‌నాయక్


కాశీబుగ్గ: వాలీబాల్ ఆడుతున్న ఆర్డీవో భరత్‌నాయక్

ఆట అదిరింది..

- నియోజకవర్గస్థాయి 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడలు ప్రారంభం


ఇచ్ఛాపురం: వాలీబాల్‌లో తలపడుతున్న క్రీడాకారులు


ఇచ్ఛాపురం: కబడ్డీలో తలపడుతున్న మహిళలు

టెక్కలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడల్లో భాగంగా నియోజకవర్గస్థాయి పోటీలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పోటీలను ప్రారంభించి ఉత్సాహ పరిచారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల మైదానాల్లో జరిగిన పోటీలను ఎంపీపీ అట్ల సరోజనమ్మ, ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి, తహసీల్దారు కె.ప్రవల్లిక, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు పొందల రామకృష్ణ ప్రారంభించారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులంతా హాజరై నియోజకవర్గ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించారు. రెండు రోజుల పాటు ఈ క్రీడలు జరగనున్నాయి.

పలాసలో..

కాశీబుగ్గ: పలాస హైస్కూల్ క్రీడా మైదానంలో పలాస నియోజకవర్గ స్థాయి పోటీలను ఆర్డీఓ భరత్‌నాయక్ ప్రారంభించారు. క్రీడాకారులకు పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులతో వాలీబాల్ ఆడి ఉత్సాహ పరిచారు. పలాస నియోజవర్గ క్రీడల ఇన్‌చార్జి పట్ట తవిటయ్య ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో మూడు మండలాలకు చెందిన క్రీడాకారులు హాజరయ్యారు. పురుషుల బ్యాడ్మింటన్‌లో పీఎంపురం, పురుషోత్తపురం, కొండలోగాం, మహిళా కేటగిరీలో పద్మనాభపురం కాలనీ, దున్నవూరు, బాతుపురం జట్లు గెలిపొందాయి. వాలీబాల్ విభాగంలో కొండలోగాం, కొత్తపేట, సూదికొండ, బాతుపురం, ఖోఖోలో పురుషోత్తపురం, పద్మనాభపురం, కొండలోగాం, బెలిపటియా, అక్కుపల్లి, నువ్వలరేవు గెలిపొందాయి. అలాగే బ్రాహ్మణతర్లా జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించగా గోవిందపురం, హరిపురం, చినబడం జట్లు విజయం సాధించాయి. కార్యక్రమంలో పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, పలాస ఎంపీడీవో రమేష్‌నాయుడు, నియోజకవర్గ పీఈటీలు లోకేశ్వరరావు, గణేష్‌కుమార్, గజేంద్ర, రామారావు, రామ్‌జీ,పద్మలోచన, శేఖర్, సుధా ఉన్నారు.

ఇచ్ఛాపురంలో..

ఇచ్ఛాపురంలోని శ్రీసురంగి రాజా క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. నాలుగు మండలాల నుంచి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు 322 మంది క్రీడాకారులు హాజరయ్యారు. బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట, బాలికల విభాగంలో సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం, కబడ్డీ పురుషుల విభాగంలో సోంపేట, ఇచ్ఛాపురం, కంచిలి, మహిళల విభాగంలో కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట, ఖోఖో మహిళల విభాగంలో ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి, వాలీబాల్ మహిళల విభాగంలో కవిటి, కంచిలి మండలాలు వరుస మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. పోటీలను మండల తహసీల్దార్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీలో ఈశ్వరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, జోన్–1 వ్యాయామ ఉపాధ్యాయ అధ్యక్షుడు కె.పద్మనాభంరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకానికి నాంది

- ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ


మహిళకు బ్రోచర్‌ను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కవిటి: నవరత్న పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవశకానికి నాందిపలికారని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆర్.కరాపాడు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందించిన లబ్ధిని వివరించారు. నిరంతరం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని స్థానికులను కోరారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ వై.నీలయ్య, సర్పంచ్ మురపాల లచ్చయ్య, ఎంపీటీసీ సభ్యురాలు బంగారు ఝాన్సీ పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల దిశగా ప్రణాళిక

టెక్కలి: రానున్న పదోతరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంతా మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయులంతా ప్రత్యేక ప్రణాళికతో బోధనలు అందజేసే విధంగా చూడాలని ఉప విద్యా శాఖాధికారి జి.పగడాలమ్మ సూచించారు. బుధవారం టెక్కలిలో డివిజన్ స్థాయిలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. డైలీ, ఆన్‌లైన్ పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఈఎండీపీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సైన్స్ అధికారి ఎస్.కుమారస్వామి, పరీక్షల విభాగం కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు, చిలుకు కృష్ణారావు, ఎస్.హరిబాబు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

- ఆర్డీవో భరత్‌నాయక్


అధికారులతో మాట్లాడుతున్న భరత్‌నాయక్

ఇచ్ఛాపురం రూరల్: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పలాస ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్నికల అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు పనులు పూర్తి చేయాలని, రన్నింగ్ వాటర్ ఉండాలని, వాటికి సంబంధిత సూచిక బోర్డులు ఉండాలన్నారు. ర్యాంపులు లేని చోట వాటిని నిర్మించాలన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడారు. ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో తప్పులుంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్లు సదాశివుని గురుప్రసాద్, బి.వి.సత్యన్నారాయణ, హైమావతి, రామచంద్రరావు, ఎంపీడీవోలు ఎం.ఈశ్వరరావు, బి.వి.రమణ, సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

- మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్


పాలవలసలో మాట్లాడుతున్న సాయిరాజ్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, పేద ప్రజలకు అందిన సంక్షేమాన్ని చూసి ప్రభుత్వాన్ని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ కోరారు. పాలవలస, కర్తలిపాలెం గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి చరిత్ర సృష్టించారన్నారు. రానున్న ఎన్నికలో పార్టీ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు మర్ల హేమలత, పాందూరు గున్నయ్య, నాయకులు పొడుగు కామేష్, కోట్ని శ్రీనివాసరావు, పాపారావు, మోహనరావు, బాలరాజు, ఢిల్లీరావు, ఆర్.రమేష్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

'శివాజీనగర్‌లో అడుగుపెట్టే అర్హత వారికి లేదు'


మాట్లాడుతున్న సంతోష్‌కుమార్, ఆనందరావు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 20వవార్డు శివాజీనగర్‌లో అడుగు పెట్టడానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అర్హత లేదని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అంబటి ఆనందరావు అన్నారు. శివాజీనగర్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. వార్డులో టీడీపీ నాయకులు సమావేశం ఏర్పాటు చేయడానికి వారికి ఎటువంటి అర్హత ఉందో చెప్పాలన్నారు. ఇక్కడ మంత్రి సీదిరి అప్పలరాజు సహకారంతో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ఆధ్వర్యంలో రూ.85 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు, కంకరోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. వంద కోట్లతో ఇంటింటికీ మంచినీటి కుళాయిల ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు. టీడీపీ నాయకుడు గౌతు శ్యామసుందర శివాజీ హయాంలో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. శివాజీనగర్ పేరుతో ఉన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఛత్రపతి శివాజీనగర్‌గా పేరును మార్చుకుంటామన్నారు. నాయకులు అంబటి ఆనందరావు, సావుకారి నాగేశ్వరరావు, కింతల బాబూరావు, మూల దయాకర్, దట్టి పార్వతమ్మ, కిరణ్‌దేవి, కిల్లి దుర్యోధన బమ్మిడి సుధాకర్, బమ్మిడి బాలక్రిష్ణ, మద్దిల రాజు, పైడి గోపాల్, అందవరపు సూర్యనారాయణరావు, ఎలకల కామేష్, నెయ్యిల వినయ్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- సీదిరి శ్రీదేవి


మాట్లాడుతున్న సీదిరి శ్రీదేవి

వజ్రపుకొత్తూరు రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి అన్నారు. వజ్రపుకొత్తూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్దాన ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి అప్పలరాజును గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల సమీపిస్తున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పని చేయాలన్నారు. అంతకు ముందు గ్రామ దేవత కొత్తూరు పోలమ్మ అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపీపీ వంక రాజు, పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు, విప్ తిర్రి గుణ, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు మద్దిల హరినారాయణ, నర్తు లక్ష్మీనారాయణ, ఇరోతు హేమంత్, బమ్మిడి మోహన్‌రావు, కొయిరి ఢిల్లేశ్వరరావు ఉన్నారు.

బాలికలు చదువులో రాణించాలి

- ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం


టెక్కలి: ఎంజేపీ ఏపీ పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థినులు


ఇచ్ఛాపురం రూరల్: బాలిక దినోత్సవంలో చిన్నారులు


కోటబొమ్మాళి: కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థినులు, సిబ్బంది

మందస: బాలికలు చదువులో బాగా రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని వక్తలు అన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మందస మండలం వీరగున్నమ్మపురం పంచాయతీ పరిధిలోని కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి మాట్లాడుతూ.. బాలికలు తప్పక చదువుకోవాలని కోరారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నేషనల్ గర్ల్ చైల్డ్ డే అక్షర ఆకృతిలో కూర్చొని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు జి.సంతోషిణి, ఆర్.ఉమాసుందరి, ఎల్.లలితకుమారి, ఎం.ఇంద్రావతి, ఎల్.లావణ్య, ఎ.మీన, పి.భవాని, బి.భాగ్యలక్ష్మి, ఎస్.భాగ్యలక్ష్మి, పి.పావని, జి.గుణవతి, డి.ఢిల్లేశ్వరి, బి.శాంతిప్రియ పాల్గొన్నారు.

బాలికా సాధికారతపై అవగాహన ..

టెక్కలి: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులంతా స్థానిక ఎంజేపీ ఏపీ పాఠశాలలో విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. డిగ్రీ విద్యార్థులంతా పాఠశాల స్థాయి విద్యార్థినులకు బాలికా సాధికారత అంశాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి

టెక్కలి: బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కె.కొత్తూరు పీహెచ్‌సీ వైద్యురాలు ఇంద్రజ సూచించారు. బాలికల దినోత్సవం సందర్భంగా పాతనౌపడలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సిబ్బంది కె.వెంకట్రావు, ఎన్.కృష్ణారావు పాల్గొన్నారు.

కంచిలి మండలంలో..

కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మాధవీబెహరా ఆధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: భవానీపురం ప్రాథమిక పాఠశాలలో బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు షణ్ముఖరావు మాట్లాడుతూ.. ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలికలను ఎలా సంరక్షించుకోవాలన్న అంశంపై వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్త బర్రి నరసమ్మ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక కేజీబీవీలో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన ఆవశ్యకతను ఉపాధ్యాయులు వివరించారు. బాలికలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎస్.కె.లక్ష్మీప్రశాంతి, పీఈటీ రమణమ్మ పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నీ విజేత బెలగాం


బెలగాం జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న జయప్రకాష్, కిరణకుమారి, పూర్ణచంద్రుడు

కవిటి: డి.గొనపపుట్టుగలో ప్రతిభ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ విజేతగా బెలగాం జట్టు నిలిచింది. బుధవారం నిర్వహించిన ఫైనల్ పోటీలో నిర్వాహక ప్రతిభ యూత్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. పది రోజులకుపైగా టోర్నీ రసవత్తరంగా సాగింది. విజేతగా నిలిచి బెలగాం జట్టుకు రూ. 20 వేల నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ స్థానం పొందిన డి.గొనపపుట్టుగ జట్టుకు రూ.12 వేల నగదుతో షీల్డ్‌ను అందించారు. మ్యాన్‌ఆఫ్ ది టోర్నమెంట్ కరగాన లక్ష్మీనారాయణ, ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా కరగాన సూర్యప్రకాష్, ఉత్తమ బౌలర్‌గా కరగాన చంద్రయ్య, ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా కరగాన దిలీప్, బెస్ట్‌కీపర్‌గా అవినాష్,బెస్ట్‌ఫీల్డర్‌గా ఢిల్లీరావు ఎంపికయ్యారు. విజేతలకు బెందాళం జయప్రకాష్, సర్పంచ్ కిరణకుమారి, ఎంపీటీసీ చందాన పూర్ణచంద్రుడు బహుమతులు అందించారు.

రోడ్ల మరమ్మతులకు రూ. 2.52 కోట్ల మంజూరు

- టెక్కలి నుంచి చెట్లతాండ్ర, ఎన్ఎం రోడ్డు నుంచి పిట్టలసరియా రోడ్లకు మహర్దశ


మరమ్మతులు జరగనున్న టెక్కలి–చెట్లతాండ్ర ప్రధాన బీటీ రోడ్డు

టెక్కలి: టెక్కలి మండలంలో పలు ప్రధాన బీటీ రోడ్లకు మహర్దశ పట్టనుంది. వీటి మరమ్మతులకు ఆర్అండ్‌బీ శాఖ సుమారు రెండు కోట్ల 52 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఎండీఆర్ పనుల్లో భాగంగా నిధులు మంజూరు చేయడమే కాకుండా టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి చేశారు. వచ్చే నెలలో ఈ పనులు ప్రారంభం కావాల్సి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. టెక్కలి అంబేడ్కర్ జంక్షన్ నుంచి భగవాన్‌పురం మీదుగా చెట్లతాండ్ర గ్రామం వరకు ఉన్నటువంటి ప్రధాన రహదారి మరమ్మతుల కోసం రూ. ఒక కోటి 52 లక్షలు మంజూరు చేశారు. అలాగే జాతీయ రహదారి నుంచి నౌపడ–మెళియాపుట్టి రోడ్డులో గూడేం గ్రామం మీదుగా పిట్టలసరియా గ్రామం వరకు ఉన్నటువంటి ప్రధాన బీటీ రోడ్డు మరమ్మతుల కోసం ఒకకోటి రూపాయలను మంజూరు చేశారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. వచ్చేనెలలో పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

కంచిలి: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి అన్నారు. మకరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్యాబ్‌లను సక్రమంగా వినియో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, ఎంఈవో–2 కె. చిట్టిబాబు, హెచ్ఎం బాబూరావు, స్థానిక నేత ఎలుసూరి అప్పారావు ఉన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కోటబొమ్మాళి: చిన్నబమ్మిడి యూపీ స్కూల్లో 30 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీటీసీ సభ్యుడు వాన అసిరినాయుడు బుధవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య పాల్గొన్నారు.


కోటబొమ్మాళి: ట్యాబ్‌లతో విద్యార్థులు


కంచిలి: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి